విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 28, మే 2023

రాప్తాడు గ్రామంలోకి బస్సులు వెల్లవు.. దిగండి

- జాతీయ రహదారిపైనే దించేస్తున్న డ్రైవర్, కండక్టర్లు
- గ్రామంలోకి వెళ్లాలని అడిగితే రుసురుసలాడుతున్న ఆర్టీసీ సిబ్బంది
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర - రాప్తాడు : గవర్మెంట్ బస్సు ఎళ్లిపోతుంది, టౌనుకు పొయ్యోద్దాము... రెండు కిలోమీటర్లు నడవాలి అనేది రెండు దశాబ్దాల కిందటి మాట. తర్వాత ఆర్టీసీ బస్సు సౌకర్యం వచ్చినప్పటి నుండి రోడ్లు రవాణా సౌకర్యం మెరుగవ్వడంతో ప్రయాణీకులకు నడిచే బాధలు తప్పాయి. అయితే మళ్ళీ ఇటీవలి కాలంలో జాతీయ రహదారులు ఏర్పడడంతో గ్రామాల్లోకి బస్సులు రాకుండా మరో రూట్లో వెళ్తుండడటంతో ప్రయాణీకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇందుకు ఉదాహరణ రాప్తాడు నియోజకవర్గ కేంద్రం... అనంతపురం నుండి ధర్మవరం పంగల్ రోడ్డు వయా ఈనాడు ఆఫీసు, రైల్వే గేట్, గంగలకుంట సమీపంలోని సెరికల్చర్ ఆఫీసు రోడ్డు నుండి రాప్తాడు గ్రామం మీదుగా పెనుకొండ, హిందూపురం, మడకశిర, గోరంట్ల, పెనుకొండ, ధర్మస్థల ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్ బస్సులు రాకపోకలు సాగించేవి. అదేవిధంగా బెంగళూరు వైపు నుండి కూడా రాప్తాడు గ్రామం మీదుగా అనంతపురం జిల్లా కేంద్రానికి బస్సులు వెళ్తుండడంతో ప్రయాణీకులకు సౌకర్యంగా ఉండేది. ఇప్పటి వరకు బాగానే ఉంది. అయితే ఇటీవల రాప్తాడు 44వ జాతీయ రహదారి నుండి గంగలకుంట రైల్వే గేట్ మీదుగా నూతనంగా నాలుగు వరుసల రహదారి వేశారు. దీంతో గ్రామంలోకి ఎం.బండమీదపల్లి పల్లెవెలుగు ధర్మస్థల పెనుకొండ బస్సులు మాత్రమే గ్రామంలో నుండి రాకపోకలు సాగిస్తున్నాయి. మిగతా బస్సులు అన్నీ రాప్తాడు 44వ జాతీయ రహదారి పై జంక్షన్ మీదుగా అనంతపురం నుండి బెంగళూరు వైపు, బెంగళూరు వైపు నుండి అనంతపురం జిల్లా కేంద్రానికి వెళ్తున్నాయి. దాదాపు ఏడాదికిపైగా ఇలా బస్సులు వెళ్తుండడంతో ప్రయాణీకులకు ఇబ్బందులు మొదలయ్యాయి. రాప్తాడు నుండి బెంగళూరు వైపు వెళ్లాలన్నా, బెంగళూరు వైపు నుండి రాప్తాడు గ్రామంలోకి రావాలన్నా దాదాపు కిలోమీటరు దూరం నడవలసి వస్తుండడంతో వృద్ధులు, మహిళలు, యువతులు, వ్యాధిగ్రస్తులు నానా తంటాలు పడాల్సి వస్తోంది. ఇటీవల షుగర్ వ్యాధి ఉన్న ఓ మహిళ బెంగళూరు నుండి రాప్తాడుకు ఆర్టీసీ బస్సులో వస్తోంది. రాప్తాడు వద్ద అనంతపురం వెళ్లే జాతీయ రహదారి రాగానే రాప్తాడు ప్రయాణీకులు బస్సు దిగాలని విజిల్ వేశాడు. షుగర్ వ్యాధి ఉన్న రాప్తాడుకు చెందిన ఓ మహిళ గ్రామంలోకి బస్సు వెళ్తుంది కదా అని అడిగితే ఆ పేషంటుపై కండక్టర్ కోపంతో రుసరుసలాడుతూ జాతీయ రహదారిపైనే దింపేశాడు. అక్కడ నుండి ఆమె నడచుకుంటూ వస్తుండగా స్పృహతప్పి సొమ్మసిల్లి పడిపోయింది. స్థానికులు గమనించి బంధువులకు సమాచారం చేరవేయగా ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్సలు చేయించారు. మరో వృద్ధ మహిళ బెంగళూరుకు వెళ్లి తిరుగు ప్రయాణంలో రాత్రి 10గంటల సమయంలో వస్తుండగా రాప్తాడు వద్దకు రాగానే కండక్టర్ ఆమెను దించేసి వెళ్ళిపోయాడు. కిలోమీటరు దూరం బిక్కుబిక్కుమంటూ నడచుకుంటూ వచ్చి గమ్యస్థానం చేరుకుంది. డిపో మేనేజర్లు చొరవ తీసుకుని ఏ రూట్ బస్సు నిర్దేశించిన రహదారిలో వెళ్తోంది, ఏ బస్సు వెళ్ళడం లేదు అన్న విషయాలపై రూట్ సూపర్వైజర్లు చెక్ చేయాలి. ఇవన్నీ తెలిసినా కూడా ఆర్టీసీ ఉన్నతాధికారులు మిన్నకుండి పోవడం దారుణం. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అన్ని రకాల బస్సులు రాప్తాడు గ్రామం మీదుగా రాకపోకలు సాగించేలా చొరవ చూపాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

మంచినీటి దాహార్తి తీర్చడానికి బోర్ ఏర్పాటు

విశాలాంధ్ర - తాడిపత్రి : పట్టణంలోని రెండోవ వార్డ్ ఏటిగడ్డ పాలెంలోని ప్రజల దాహార్తి తీర్చడానికి ఫయాజ్ భాషా సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఫయాజ్ భాష శనివారము మంచినీటి బోర్ వేయడానికి బోర్వెల్ మిషన్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ కాలనీలోని కొళాయి నీరు రావడం లేదు. కొళాయి నీరు వచ్చినప్పటికీ దుర్వాసన వస్తుందని తమ దృష్టికి తెచ్చారు. దీంతో తమకు చేతనైత సహాయంగా ప్రజల నీటి కష్టాలను తీర్చడానికి తక్షణమే స్పందించి బోర్వెల్ ని తెప్పించి బోర్ వేయిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వక్ బోర్డ్ అధ్యక్షుడు షాషావలి ఉపాధ్యక్షుడు వై. మహబూబ్ బాషా, సుల్తాన్ ముదిన్, ఇక్బాల్, సుధాకర్, రంగనాథ్, జునైద్, గురు ప్రసాద్, ఆలూరు ప్రసాద్ రెడ్డి, అగ్గిరప్ప, రియాజ్, వలి, బషీర్, నూర్, మహారాజ్, ఆర్డి ఖాదర్ బాషా పాల్గొన్నారు.

వాలంటీర్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - విడపనకల్లు : మండల పరిధిలోని వి.మాలాపురం గ్రామ వాలంటరీ కె ఓబులేసు గుండె ఆపరేషన్ చేయించుకోవడంతో శనివారం అనంతపురం జిల్లా ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి గ్రామానికి వచ్చి వాలంటరీ పరామర్శించి ఆరోగ్య పరిస్థితి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ వెంట విడపనకల్లు మాజీ ఎంపీపీ రమణారెడ్డి, రాంబాబు, మాలాపురం వైసిపి నాయకులు కేసన్న, గురుస్వామి, గోపి, డీలర్ రవి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్రీలేఖ, భూమా విజయ్, లోక రాజు, సురేష్, బెల్లం వేంకటేష్ తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర - బొమ్మనహాల్ : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ పద్మ వైస్ ఎంపీపీ రమేష్ పేర్కొన్నారు. శనివారం బొమ్మనహాళ్ లో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పద్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కు ప్రధాన శాఖ అధికారులు గై హాజరు అవడంతో ప్రజా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. ప్రధానంగా గ్రామాల్లో ఎండలు ఎక్కువగా ఉండటంతో తాగునీటి ఎద్దడి ఎక్కువగా ఉందని, చేతి బోర్లు మ రమ్మత్తులు చేయాలని, అధికారులను ఎంపీటీసీలు కోరారు. మండల విద్యాశాఖ అధికారి తిమ్మప్ప మాట్లాడుతూ మండలంలో 10వ తరగతి ఉత్తీర్ణత శాతం గతం కంటే మెరుగ్గా ఉందని తెలిపారు. మండలంలో 39 పాఠశాలలో నాడు నేడు కింద సిమెంటు కొరత కారణంగా కొంత ఆలస్యమైంది. జూన్ మొదటి వారంలోపు పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. జగనన్న విద్య కానుకలు పాఠశాల తెరిచేలోపు విద్యార్థులకు అందజేస్తామన్నారు. బడి ఈడు పిల్లలు బడిలో ఉండే విధంగా ప్రజాప్రతినిధులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. హౌసింగ్ ఏఈ గోవర్ధన్ మాట్లాడుతూ మండలానికి 375 గృహాలు మంజూరయ్యాయని, గృహ నిర్మాణం వేగవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు సహకారం అందించాలన్నారు. గ్రామాల్లో సచివాలయాలు ఆర్ బి కే లు విలేజ్ క్లినిక్ లు త్వ ర తగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో తాగునీటి కొ రత లేకుండా చూస్తామని ఆర్డబ్ల్యూజేఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నాగరత్నమ్మ, కోఆప్షన్ నెంబర్ మాబు సాబ్, ఎంపీటీసీలు, సర్పంచులు, ఎంపీడీవో షకీలా బేగం, తహసిల్దార్ శ్రీనివాసులు, ఈ ఓ ఆర్ డి విజయమ్మ, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశులు, పశు వైద్యాధికారి వెంకటరెడ్డి, ఆర్డబ్ల్యూజేఈ చైతన్యకుమార్, పంచాయతీ రాజ్ జేఈ జగదీష్, ఎంఈఓ తిమ్మప్ప, హౌసింగ్ ఏఈ గోవర్ధన్, ఉపాధిహామీ ఏపీవో సంజీవ్ కుమార్ హాజరయ్యారు. మిగతా శాఖ అధికారులు గయ్హాజరు అయ్యి కింద స్థాయి అధికారులు వచ్చారు. మారీ కొన్ని శాఖ అధికారులు గై హాజరు అయ్యారు.

సచివాలయం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : సిఎం జగన్ ప్రవేశ పెట్టిన గ్రామ, వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు ఎదుర్కొంటున్న సమస్యలపై వైసీపీ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు శనివారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ కమీషనర్ల నుండి శానిటరీ ఇన్స్పెక్టర్లు, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల పై ప్రభుత్వ పెద్దల వేధింపులు ఆపాలని అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి వచ్చిన జీఓ ను అనుసరిస్తూ ఏర్పాటైన సెలవులు అమలు చేయకుండా ఉద్యోగుల ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు. రోజుకు 10 నుండి 14 గంటలు పని చేయిస్తూ కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్నారని ఉద్యోగులతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్ మానసపుత్రిక గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల్లో అధికశాతం మంది మహిళలు, గర్భిణులు ఉన్నారని వారి ఆరోగ్య పరిస్థితులు పరిగణలోనికి తీసుకుని సమయపాలన అమలు చేయకుండా సస్పెండ్‌ల పేరుతో కొందరు అధికారులు హింసిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అలాంటివారిపై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.చెత్త సేక రణ, చెత్తపన్నుపై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలు వ్యతిరేకిస్తు న్నారని ప్రజలు పన్ను చెల్లించకపోతే సెక్రటరీలే తమ జీతంలో చెల్లించాల్సి ఉంటుందని వారిని వేధించడం సబబు కాదని దుయ్యబట్టారు. సెక్రటరీలకు పారిశుధ్య పనులను అప్ప యించి వారితో మేస్త్రిలుగా పనులు చేయించడం బాధాకరమన్నారు. సచివాలయాల ఉద్యోగుల జాబ్ చార్ట్ ను అమలు చేయకుండా వేధిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని సీఎం జగన్‌ను డిమాండ్ చేశారు. అంతేకాకుండా జనన - మరణ ధ్రువీకరణ పత్రాల జారీ, నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్, మ్యారేజ్ సర్టిఫికెట్, ఎన్విరాన్మెంట్, ప్లాస్టిక్ నియంత్రణ, ఫుడ్ సేఫ్టీ చెకింగ్ విధులు వీరికి వెంటనే ఇచ్చి వారి ఆత్మ గౌరవాన్ని కాపాడాలని కోరారు. వార్డు శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు జీఓ. నెంబర్ 650 ప్రకారం సచివాలయం ఉద్యోగులు ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు మాత్రమే సమయపాలన అనే జీవో ని అమలు చేయాలన్నారు.జూన్ 1 నుండి సచివాలయం ఉద్యోగులు సమయపాలన పాటిస్తారని కమీషనర్‌లు సస్పెండ్ చేస్తామని వేధింపులకి పాల్పడిన వారిని సస్పెండ్ చేసినా కమిషనర్‌ల పై న్యాయపోరాటానికి సిద్ధం అవుతామని హెచ్చరించారు. సి.డి.ఎమ్.ఏ ఇచ్చిన సెలవుల ఉత్తర్వులు అన్ని మున్సిపాలిటీలలో అమలు చేయా లని డిమాండ్ చేశారు. జనన-మరణ ధ్రువీకరణ పత్రాల జారీ, ఎన్.ఓ.సి సర్టిఫికెట్, మ్యారేజ్ సర్టిఫికెట్, ట్రేడ్ లైసె న్స్ జారీ జు అధికారం వీరికి అప్పగించాలన్నారు. మహిళా సెక్ర టరీల పై వేధింపులు ఆపాలని సస్పెండ్ ఉత్తర్వులు ఎత్తివేయా లని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆంధ్ర ప్రదేశ్ శానిట రీ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీస్ అసోసియేషన్ రా ష్ట్ర గౌరవాధ్య క్షుడు గుజ్జుల ఈశ్వరయ్య నేతృత్వంలో సచివా లయ ఉద్యోగులందరినీ ఏకం చేసి భవిష్యత్తు ఉద్యమ కార్యా చరణ రూపొందిస్తామని వైసీపీ ప్రభుత్వాన్ని రాజారెడ్డి హెచ్చరించారు.

విద్యార్థినీలతో ఉపాధ్యాయులు అసభ్యకర ప్రవర్తన

విశాలాంధ్ర - గుంతకల్లు : రాష్ట్రంలో మైనర్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తూ నాడు నేడు కార్యక్రమాలు, ఇంగ్లీష్ మీడియం విద్య బోధనకు పెద్దపీట వేశారు. చదువుకు ఎంతో ప్రాధాన్యతిస్తూ ఇతర రాష్ట్రాల కంటే చదువులో ముందుండడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది. విద్యా బుద్ధులు నేర్పించి చిన్నారులను మంచి పౌరులుగా తీర్చి దిద్దాల్సిన టీచర్లు పెడదోవ పడుతున్నారు. టీచర్లు విద్యార్థినీలపై అసభ్యకరమైన విధంగా పాల్పడుతున్నారు. విద్యాశాఖ అధికారులు ఇలాంటి వాటిని అదుపులోకి తెచ్చి విద్యా వ్యవస్థను సరిదిద్దేది పోయి పెడచెవి వేస్తున్నారు. పురుష టీచర్లు అసభ్యకరంగా ప్రవర్తిస్తూ చిన్నారుల బాల్యాన్ని నాశనం చేస్తున్నారు. ఇలాంటి సమయంలో కొందరు కామాంధులుగా కళ్ళు మూసుకుపోయి మైనర్ విద్యార్థులపై అసభ్యకరంగా ప్రవర్తిస్తూ వేధింపులకు గురి చేస్తున్న సంఘటనలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది..ఈ ఉదాంతం గుంతకల్లులో ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌జెపి హైస్కూల్లో ఈ సంఘటన టీచర్ల నిర్వాకం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.. హెచ్‌జెపి హైస్కూల్లో చదువుతున్న ఆరవ తరగతి,ఏడవ తరగతి,8వ తరగతి విద్యార్థినీలకు పురుష టీచర్లతో రక్షణ లేకపోయిందని విద్యార్థినీలు విశాలాంధ్ర విలేఖరితో ఆవేదనను వ్యక్తం చేశారు. విద్యార్థినీలకు మరీ తల్లితండ్రులు లేని వారయితే మరింత వేధింపులకు గురి చేస్తున్నట్లు విద్యార్థినీలు తెలిపారు. విద్యార్థినిలపై అసభ్యకరంగా ప్రవర్తించిన టీచర్లపై ఉన్నత విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థినీల తల్లిదండ్రులు కోరారు. ఇలాంటి సంఘటనలు గుంతకల్లులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో అణిచివేతకు గురవుతున్న విద్యార్థినీలు ధైర్యంగా తల్లిదండ్రుల సహాయంతో ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉన్నత అధికారులు ప్రత్యేక నిఘ బృందాన్ని ఏర్పాటుచేసి విద్యార్థులకు రక్షణ కల్పించాలని కోరారు.

నూతన సీఐ, ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన సీపీఐ మండల నాయకులు

విశాలాంధ్ర - యాడికి : పెద్దవడుగూరు మండలం నూతన సీఐ శంకర్ రెడ్డి, ఎస్ఐ శ్రీనివాసులు పదవి బాధ్యతలు చేపట్టిన విషయం విధితమే. శనివారం పెద్ద వడుగూరు సీపీఐ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్ ఆధ్వర్యంలో సీపీఐ నాయకులతో కలిసి మర్యా దపూర్వకంగా కలిసి పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు లేకుండా చూసే బాధ్యత మీ అందరి పైన ఉంటుందని పేర్కొన్నారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే తమకు ముందుగానే తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి పోలా రంగస్వామి, క్రిష్టిపాడు శాఖ కార్యదర్శి అల్లా బ కాష్, కొండపల్లి శాఖ కార్యదర్శి ఆది నారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్లు వితరణ

విశాలాంధ్ర - బొమ్మనహాళ్ : మండలంలోని గోవిందవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శనివారం గ్రామానికి చెందిన కిరణ్ అనే యువకుడు నాలుగు కంప్యూటర్లను వితరణ చేశారు. గ్రామంలో పుట్టి పెరిగి గ్రామానికి కొంత సేవ చేయాలని ఉద్దేశంతో పాఠశాలకు కంప్యూటర్లు వితరణ చేసినట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకుని వస్తూ ఉన్నత స్థానంలో ఉంటూ పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజా సూర్యుడు, సీఆర్పీ భాస్కర్, లక్ష్మీనారాయణ, జాన్సన్ శీను తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై రిలే నిరాహార దీక్ష

విశాలాంధ్ర - తాడిపత్రి: పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద శనివారము ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలపై నిరాహార దీక్షలు చేపటారు. వారు మాట్లాడుతూ సిపిఎస్ ను రద్దు పరచి ఓపిఎస్ ను పునరుద్ధరించాలన్నారు. ప్రతి నెల ఒకటవ తారీకు జీతభత్యాలు చెల్లించే విధంగా చట్టం తేవాలన్నారు. 12 వ వేతన సవరణ సంఘం నియమించకుండానే ఉద్యోగ సంఘాలతో నేరుగా సంప్రదింపులు జరిపి 12వ వేతన సవరణను గావించాలి పదవీ విరమణ గావించిన ఉద్యోగులకు రిటైర్మెంట్ రోజునే అన్ని ఆర్థిక ప్రయోజనాలను విడుదల చేయాలని తదితర డిమాండ్ల సాధనకై లేని నిరాహార దీక్షలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నాయకులు వేణు, ఓపిరెడ్డి, రామాంజనేయులు, బాల సూర్య నారాయణ, కాజు నాయక్, రంగ ప్రసాద్, కృష్ణమోహన్ బాబు, జరీనా పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీలకు పాలు బ్రెడ్లు పంపిణీ

విశాలాంధ్ర - యాడికి : ఏపీ వడ్డెర కార్మిక సంఘం స్థాపించి మూడు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఏపీ వడ్డెర కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు దేరంగుల నాగశేఖర్, ఉపాధ్యక్షులు మార్ల మధురాజు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా పాలు బ్రెడ్లు, పండ్ల రసాలు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాడికి మండల వడ్డెర సంఘం అధ్యక్షులు వల్లెపు రాము, ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, నాగరాజు, దేరంగుల చంద్ర, రామాంజనేయులు, దేరంగుల రామకృష్ణ, శివ, శంకర్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

ఘనంగా ఆగాపే ట్రస్ట్ 12వ వార్షికోత్సం

విశాలాంధ్ర - యాడికి : మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డులో ఉన్న అగాపే వృద్ధాశ్రమం, అనాథ ఆశ్రమం ఆగాపే ప్రార్థన మందిరం 12వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా అగాపే వృద్ధాశ్రమం, అనాథ ఆశ్రమంలో ప్రార్థనలు చేసి నూతనంగా నిర్మించిన భవనాన్ని వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు,మండల ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్, వైయస్ థామస్ రెడ్డి చర్చి పాస్టర్లు, ప్రారంభించారు .అనంతరం వార్షికోత్సవానికి వచ్చిన 2500 మందికి ఆశ్రమ వ్యవస్థాపకుడు బత్తుల ప్రసాద్ చక్కటి విందు భోజనం ఏర్పాటు చేశారు.

ప్రైవేటు ఆసుపత్రులలో ఆకస్మిక తనిఖీలు

- ఆర్డీఓ ఆధ్వర్యంలో 15 బృందాలు ఏకకాల పరిశీలన

విశాలాంధ్ర - గుంతకల్లు : పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులు స్కానింగ్ సెంట ర్లలో శనివారం జిల్లా కలెక్టర్ గౌతమి ఆదేశాల మేరకు గుంతకల్ ఆర్డీవో రవీంద్ర ఆధ్వర్యంలో ఏకకాల తనిఖీలు నిర్వహించారు. ఇటీవల స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కు అందిన ఫిర్యాదుల మేరకు కలెక్టర్ మరియు డిఎం అండ్ హెచ్ఓ అదేశాల మేరకు లింగ నిర్ధారణ, ప్రైస్ లిస్ట్ నిర్వహణ, ఎన్విరాన్మెంటల్ మరియు శానిటైజేషన్, నర్సింగ్ హెూమ్‌కు సంబంధించిన గుర్తింపు పత్రాలు, అగ్నిమాపక అనుమతులు, పొల్యూషన్ కంట్రోల్, బయో మెడికల్ వేస్టేజ్ నిర్వహణ, సరైన టాయిలెట్స్ అండ్ బాత్రూములు, ఫార్మసీ రికార్డ్, తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించినట్లు తెలిపారు. ఎక్కువ శాతం ఆసుపత్రులలో ఫైర్ అనుమతులు లేకపోవడం ఫైర్ అనుమతులు ఉన్న కొన్ని ఆస్పత్రులలో ఎక్స్పైరీ దశలో ఉండటాన్ని గమనించినట్లు తెలిపారు. మరికొన్ని ఆసుపత్రులకు అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్ టి హాస్పిటల్ గుప్తా, హాస్పిటల్, సింధు హాస్పటల్ ,పద్మావతి నర్సింగ్ హెూమ్ గుడ్, కె. బి హాస్పిటల్ ,అబిడ్ స్కాన్, స్వప్న నర్సింగ్ హెూమ్, ప్రవీణ్ ఫిజియోథెరపీ, ప్రగతి హాస్పిటల్ గుడ్ ,లైఫ్ లైన్ హాస్పిటల్, ప్రకాష్ డెంటల్, సుమంత్ ఆర్థో సెంటర్ ,పద్మావతి సాయి శ్రీనివాస్, ప్రీతి నర్సింగ్ హెూమ్, వేద హాస్పిటల్ ,సాయి కృష్ణ ,హాస్పిటల్ తనిఖీలు చేసినట్లు తెలిపారు. ఇందులో కొంతమంది ఫైర్ ఎన్‌ఓసీలు లేవని ,శానిటేషన్ సరిగా లేదని ,రోగులను సరిగా రిసీవ్ చేసుకోవడం లేదని, ఫార్మసీ రికార్డులు సరిగా లేవని ,పొల్యూషన్ సర్టిఫికెట్ లేదని ,బయో మెడికల్ లేదని ,రోగులకు బిల్లులు ఇవ్వకుండా జీఎస్టీ లేకుండా ఎక్కువ డబ్బు వసూల్ చేస్తున్నారని తెలిపారు.

ఆక్రమనకు గురైన దళిత రైతు భూమిని ఇప్పించి న్యాయం చేయండి

- దళిత రైతుపై దౌర్జన్యం చేసి అవమానించిన తాహసిల్దార్‌పై చర్యలు తీసుకోండి
- రాయలసీమ ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ ప్రజా సంఘం అధ్యక్షులు ఆలం నవజ్

విశాలాంధ్ర - గుంతకల్లు : పట్టణంలోని రాయలసీమ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘం కార్యాలయంలో శనివారం అధ్యక్షులు ఆలం నవాజ్ పత్రికా ప్రకటనలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఆలం నవాజ్, కార్యదర్శి మహేంద్ర మాట్లాడుతూ నార్పల మండల ఎమ్మార్వో వేధింపులు తాలలేక దళిత రైతు పెద్దన్న కార్యాలయ ఆవరణంలో ఆత్మహత్య ప్రయత్నం చేశారన్నారు. నార్పల మండల తుమ్మెరి గ్రామానికి చెందిన దళిత రైతు పెద్దన్న తన తండ్రి పేరుపై ఉన్న భూమి నాలుగు ఎకరాల 96 సెంట్లు ఉండగా ఆ భూమిని అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణాల వారు ఆక్రమించుకొని వారి పేరు మీద చేసుకున్నారని అన్నారు. ఈ విషయంపై అనేకసార్లు తాహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ సంబంధించిన భూమి ని ఇప్పించమని ఎన్ని అర్జీలు పెట్టుకున్న పట్టించుకోలేదన్నారు.ఈ విషయం అనంతపురం ఆర్డీవో కూడా అర్జీ రూపంలో మొరపెట్టుకున్న కాలయాపన తప్ప రెండు సంవత్సరాలుగా రైతులకు న్యాయం జరగలేదన్నారు. తుది అవకాశంగా నిన్నటి రోజు నార్పల కార్యాలయంకు వెళ్లిన పెద్దన్న కార్యాలయంలో ఉన్న ఎమ్మార్వో తన భూమి ఇప్పించాలని నాకు న్యాయం చేయండి అని చెప్పుకో గా తాహసిల్దార్ ఆవేశంలో ఊగిపోయి దళిత రైతు పెద్దన్న పై దౌర్జన్యంగా మీ భూమి రాదు నీకు కాదు దిక్కు వచ్చిన వారికి చెప్పుకోమని నీ భూమి నీకు ఇచ్చేది లేదని కఠినంగా మాట్లాడడంతో కార్యాలయం సిబ్బందితో మెడ బట్టి బయటకు తోసి వేయడం జరిగిందన్నారు. తనకు రావలసిన భూమి విషయంలో నాకు న్యాయం జరగదని భావించిన దళిత రైతు పెద్దన్న తాహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య కు ప్రయత్నించాడని అన్నారు. ఇలాంటి ఘటనలు జరగడం ఈ ప్రభుత్వంలో సర్వసాధారణంగా మారుతుందన్నారు. బలహీన వర్గాలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం అధికారులు ఉన్నత వర్గాలకు కొమ్ముకాస్తున్నాయన్నారు. ఇప్పటికైనా మీరు మారకపోతే అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా దళిత రైతు పెద్దన్నకు చెందిన భూమిని ఇప్పించి రైతుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దళిత రైతుపై దౌర్జన్యం చేసి అవమానపరిచిన ఎమ్మార్వో పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు గాలి మల్లికార్జున పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో అన్నదాత దుర్మరణం

విశాలాంధ్ర - కళ్యాణదుర్గం : మండలంలోని గోళ్ళ సమీపంలో శనివారం మధ్యాహ్నం ఆంజనేయస్వామి గుడి ఎదురుగా అనంతపురం -కళ్యాణదుర్గం ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో అన్నదాత మృతి చెందారు. కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన బోయ శ్రీనివాసులు (55) పొలం పనులు కోసం వెంకటంపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఆంజనేయ స్వామి గుడి సమీపంలో వెనకనుంచి వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ సంఘటనలో శ్రీనివాసులు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కారు డ్రైవర్ పరారీలో ఉన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కొండను తవ్వి ఎలుకను పట్టారు

విశాలాంధ్ర - గుమ్మగట్ట : ఉపాధి హామీ, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్ తదితర శాఖల్లో 2023లో జరిగిన 735 పనులకు 1156 కోట్లకు జరిగిన పనులకు సంబంధించి గత వారం రోజులుగా సామాజిక తనిఖీ బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి 15వేల రూపాయల రికవరీ చూపటం కొండల తవ్వి ఎలుకను పట్టినట్టు ఉందని పలువురు ఆరోపించారు. శనివారం మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం జరిగింది. సమావేశంలో డిఆర్పీలు పంచాయతీలు వారీగా జరిగిన పనులు ప్రస్తుతవాటి స్థితిగతులను వివరించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా మొక్కల పెంపకం, అస్తవ్యస్తంగా ఉందంటూ ఆరోపించారు. కార్యక్రమంలో పిఓ సుధాకర్ రెడ్డి, ఫిరోజ్, ఎంపీడీవో శ్రీనివాస్, జడ్పిటిసి పి మహేష్, సర్పంచ్ విజయలక్ష్మి, ఏపీవో సురేష్, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - శింగనమల : మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో శనివారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎల్ ఎం ఉమా మోహన్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. అందులో భాగంగా శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన సమ్మర్ క్యాంపు ను సందర్శించి విద్యార్థులతో కథల పుస్తకాలు చదివించారు. పిల్లలు బాగాచదవడం, ఆటలాడు కోవడం తదుపరి రికార్డులను పరిశీలించి సంతృప్తి ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి జి కృష్ణ, రిటైర్డ్ ఉద్యోగులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

దహన సంస్కారానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - బొమ్మనహాల్ : కెఎస్ఆర్‌టిసి బస్సు ద్విచక్ర వాహనం ఢీకొని బొమ్మనహాల్ మండలం నేమకల్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ తిమ్మప్ప కుమారుడు బోయ రమేష్ (22) యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం కర్ణాటకలోని బళ్ళారి సమీపాన కొలూరు క్రాస్ వద్ద చోటు చేసుకున్న విషయం తెలిసిందే. శనివారం విషయం తెలుసుకున్న రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి తనయుడు యువనేత కాపు ప్రవీణ్ రెడ్డి అందుబాటులో లేకపోవడంతో వారి ఆదేశాల మేరకు బొమ్మనహాళ్ కేపీ అర్ యూత్ టీం ద్వారా బాధిత కుటుంబానికి రూ.10,000 దహన సంస్కారానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరమేశ్వర, రామాంజనేయులు, కేపిఆర్ యూత్ టీం వై రాముడు, జగన్, అంజి, రమేష్, ధనుంజయ, అనిల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 28, మే 2023

ఉచిత గుండె వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - ధర్మవరం : పట్టణంలోని కాయగూరల మార్కెట్ వద్ద గల విద్యుత్ ఆఫీస్ ఎదురుగా గల వాసవి క్లబ్ ఆసుపత్రిలో ఈనెల 29వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత గుండె వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు వాసవి క్లబ్ అధ్యక్షులు ఓలిగ నాగ, కార్యదర్శి మోకా రవి, కోశాధికారి తక్కశిల లలిత్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం కిమ్స్ సవేరా హాస్పిటల్ వారి సహాయ సహకారాలతో ఈ శిబిరమును నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ శిబిరంలో గుండెనొప్పి, చాతినొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్ళు తిరగడం, గుండెలో మంట,

చాతి బరువుగా ఉండడం, కాళ్లు వాపు రావడం, చెమటలు పట్టడం లాంటి సమస్యలకు చక్కటి వైద్య చికిత్సలతో పాటు సలహాలు కూడా వైద్యులచే ఇవ్వబడును అని తెలిపారు. అదేవిధంగా జి ఆర్ బి ఎస్/ బి పి/ ఈ సి జి/ 2డి ఏకో కూడా ఉచితంగా నిర్వహించబడును అని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని గ్రామ, పట్టణ పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

24 గంటలలోపే హత్య కేసును చేదించిన వన్‌టౌన్ పోలీసులు

- మద్యం మత్తు తగాదాలే హత్యకు కారణం..
- సీఐ సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర - ధర్మవరం : పట్టణంలోని సిద్దయ్య గుట్ట వద్ద గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుడి వద్ద సాకే నవీన్ కుమార్ అనే వ్యక్తిని అతి దారుణంగా శుక్రవారం రాత్రి 8 గంటలకు హత్య చేసిన సంఘటనను,24 గంటలలోపే వన్టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో కేసును చేదించడం జరిగింది. శనివారం వన్టౌన్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో కేసు యొక్క చేదింపు వివరాలను తెలిపారు. మృతి చెందిన సాకే నవీన్ కుమార్ వృత్తిరీత్యా పెయింటర్ ఉంటూ జీవనం కొనసాగించేవాడు. మృతునితో పాటు తమ్ముడు సాకే సాయినాథ్ కూడా ఇదే వృత్తి కొనసా గిస్తూ ధర్మవరంలో జీవించేవారని తెలిపారు. మృతుడు సాకే నవీన్ తమ్ముడు సాకే సాయినాథ్ ముద్దాయి నిమ్మల రెడ్డి శేఖర్లు తాగుడుకు అలవాటు పడ్డారనీ తెలిపారు. శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో హాతుడు సాకే నవీన్ ను రెడ్డి శేఖర్ ను తాగి ఉండి, దేవాలయంలోనికి పోరాదు అని చెప్పగా, దానికి విభేదించి ముద్దాయి రెడ్డి శేఖర్ హాతోడితో గొడవ పడి అక్కడే ఉన్న బండరాయితో తలమీద మూడుసార్లు మోదీ దారుణంగా హత్య చేసి పరారయ్యాడని తెలిపారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల మేరకు 24 గంటల లోపే హత్య కేసును చేదించడం జరిగిందని తెలిపారు. సిఐ సుబ్రహ్మణ్యం తో పాటు ఎస్సైలు మహమ్మద్ గౌస్, మహమ్మద్ రఫీ, ట్రాఫిక్ సిఐ వహీద్ భాషా, సిబ్బంది పలు బృందాలుగా ఏర్పడి కేసును చేదించడం జరిగిందని తెలిపారు. ముద్దాయి నిమ్మల రెడ్డి శేఖర్ ను శనివారం సాయంత్రం పట్టణంలోని గాంధీనగర్ సర్కిల్లో కనపడగా అరెస్టు చేయడం జరిగిందన్నారు. హత్య చేసిన ముద్దాయి అన్నమయ్య జిల్లా కంబల్లపల్లి మండలం,

కప్పల వారి పల్లి గ్రామానికి చెందిన వాడని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాధవరెడ్డి వన్ టౌన్ సిఐను, ట్రాఫిక్ సిఐను, సిబ్బందిని అభినందించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కేతన్న, సిబ్బంది రాజప్ప, రాజన్న, జాకీర్ హుస్సేన్, రాము, అప్ప స్వామి, వెంకటేశులు, శివశంకర్ నరసింహులు పాల్గొన్నారు.

విధులలో క్రమశిక్షణగా ఉండాలి

- రాయలసీమ కమాండెంట్ మహేష్ కుమార్.

విశాలాంధ్ర - ధర్మవరం : హెూంగార్డులు విధులలో క్రమశిక్షణతో మెలిగినప్పుడే, మంచి గుర్తింపు లభిస్తుందని రాయలసీమ కమాండెంట్ మహేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ధర్మవరం సబ్ డివిజన్ లోని హెూంగార్డులు పోలీస్ క్వార్టర్స్ పెరేడ్ గ్రౌండ్లో ధర్మవరం సబ్ డివిజన్ హెూం కార్డ్ ఇంచార్జ్ ఆర్ఐ. శ్రీశైలం రెడ్డి, ఏఆర్ఎస్ఐ. శ్రీరాములు ఆధ్వర్యంలో వామ్ అప్ చేసి, స్క్వాడ్రిల్ నిర్వహించడం జరిగింది. స్క్వాడ్ డ్రిల్ ను మహేష్ కుమార్ పర్యవేక్షించడం జరిగింది. తదుపరి మహేష్ కుమార్ మాట్లాడుతూ హెూంగార్డులు నిర్వర్తించే విధులలో బందోబస్తు, ట్రాఫిక్కు, నైట్ బీట్స్ మొదలు వాటి గురించి పూర్తిగా వివరించారు. అదేవిధంగా హెూంగార్డుల యొక్క ఆరోగ్య పరిస్థితులను గూర్చి చర్చించి, ఆరోగ్య సమస్యలపై ఆరా తీశారు. విధులలో క్రమశిక్షణ చాలా కీలక పాత్ర వహిస్తుందని తెలిపారు. అలాగే హెూంగార్డ్స్ ఈ కేవైసీ చేయించినప్పటి నుండి వారికి సంబంధించిన గ్రామ, పట్టణ వార్డు సచివాలయము నందు హెూంగార్డుసును అని చూపించుచున్నదని, దీనివల్ల హెూంగార్డ్స్ కుటుంబాలకు ప్రభుత్వానికి సంబంధించిన

ఎటువంటి సంక్షేమ పథకాలు కూడా అందడం లేదని వారు అధికారుల దృష్టికి తెచ్చారు. మరొక్కసారి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి హెూంగార్డ్స్ యొక్క సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. హెూంగార్డ్స్ ఎంప్లాయ్మెంట్ ఎంప్లాయిస్ కానందువలన రోజువారి వేతనాలు తీసుకోవడం జరుగుతోందని ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని మహేష్ కుమార్ కి హెూంగార్డులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో హెూంగార్డులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణ పనులను త్వరిగతిన పూర్తి చేయండి

విశాలాంధ్ర - కొత్తచెరువు : కొత్త చెరువులో జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణపు పనులు త్వరితన పూర్తి చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. శనివారం ధర్మవరం రోడ్ పక్కన లో ఉన్న 384 సర్వే నెంబర్లు ఇళ్ల నిర్మాణాల పనులను పరిశీలించి అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొత్త చెరువులో మూడు కాలనీలో కలిపి వెయ్యి మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేయగా ఇందులో 70 శాతం పునాదులకే పరిమితమయ్యాయని, 30% ఇల్లు కూడా వివిధ దశల నిర్మాణాల్లో ఉన్నాయన్నారు. ఈ కాలనీలో రహదారులు, విద్యుత్ సౌకర్యం, నీటి సౌకర్యాలు, త్వరితగతిన కల్పించాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. పెనుగొండ రహదారిలో 483 సర్వే నంబర్లు ఉన్న జగనన్న కాలనీకి వెళ్లే రహదారి కి స్థలం ఇచ్చిన రైతులకు నష్టపరిహారం సంవత్సరమైనా ఇప్పటికీ పడలేదని వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా త్వరితగతన ఈ సమస్యను పరిష్కరిస్తామని సూచించారు. జూన్ నెల ఆఖరికి వివిధ దేశాలలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు. బిల్లులు కూడా

వారికి త్వరగా చెల్లించాలని తెలిపారు. ఎక్కువ శాతం పునాదులకు పరిమితమయ్యాయని, వాటిని నిర్మించుకునే విధంగా లబ్ధిదారులతో మాట్లాడే వాటి పనులు మొదలుపెట్టే విధంగా చూడాలన్నారు. ఇళ్ల పట్టాల్లో అక్రమాలు జరిగాయని ఇతర గ్రామాల వారికి అధికార పార్టీ నాయకులు సూచించిన వారికి పట్టాలు ఇచ్చారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇందులో అక్రమాలు జరిగినట్టు నిరూపిస్తే వారి పైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ జిల్లా పిడి చంద్రమౌళి రెడ్డి, ఎంపీడీవో సిద్ధారెడ్డి, డిప్యూటీ తాహసిల్దార్ వెంకట్ రెడ్డి, హౌసింగ్ ఏఈ రమణారెడ్డి, ఏపిఎం నాగేంద్ర, పి ఆర్ జె ఈ నాగరాజు, విద్యుత్ ఏఈ వెంకటేష్ నాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఓబులేసు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాసుల మంత్రం.. తనిఖీ మాయం

- ప్రజాధనంపై అధికార దుర్వినియోగం
- ముడుపుల మత్తులో ముగిసిన సామాజిక తనిఖీ

విశాలాంధ్ర - లేపాక్షి : కేంద్రరాష్ట్ర ప్రభుతత్వాలు నిరుపేదల పట్ల ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తు ఉపాధి పనులు కల్పిస్తుంటే లక్షలాది రూపాయలు అవినీతి ఆధారాలున్నప్పటికీ కాసుల మంత్రానికి సామాజిక తనిఖి మాయమైందని తెలుస్తోంది. 2022-2023 సంవత్సరానికి గాను లేపాక్షి మండలానికి రూ.5 కోట్ల నిధులు విడుదల కాగా రూ.4.49 లక్షలు ఖర్చు చేసినట్టు సమాచారం. అయితే ఈ ఏడాది పనులపై ఈనెల 16 నుండి 25వ తేది వరకు నిర్వహించిన సామాజిక తనిఖి పూర్తి పనులను పరిశీలించి నప్పటికి సంబంధింత అధికారులు అవినీతిపై ఆరోపణలు లేకుండా రికార్డులను తయారు చేయడం పెద్ద ఎత్తున ముడుపులతో తనిఖీ బృందం చేతులు కట్టివేసారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అయితే 15 రోజులు తనిఖిలో రూ.1.55 లక్షలు రికవరీ చేసినట్టు చూపిన రికార్డులలో కూడా తప్పిదాలే ఉన్నాయి. గత రెండు ఏళ్ల క్రితం శిరివరంలో ఉపాధి పనులు తెలిపే బోర్డులు రూ.70 వేలు రివకరీ రాస్తే వాటిని ఈ ఏడాదిలో రాయడం ఎలా జరుగుతుందని ఆ అధికారులలోనే చర్చినీంశంగా మారింది. 12 పంచాయితీల పరిధిలో టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లకు రాసిన రికవరి రూ.85 వేలు మాత్రమే తేల్చారు. కొన్ని పంచాయితీలలో పాతపనులకే రూపరేఖలు దిద్ది రికార్డు మేరకు కొలతలు లేకపోయిన వాటిని ప్రస్తావించిన దాఖాలు లేవు. అయితే రోజులు పాటు సామాజిక బృందం తురుమంత్రంగాను విధులు నిర్వర్తించి ఉపాధి పనుల ద్వారా జగనన్న లేఔట్లు, సచివాలయాలు, ఆర్బికేలు, హౌసింగ్ తదితర పనులు చేసిన కంట్రాక్టర్ల వద్దకు తనిఖి బృందం వెళ్లగా పంచాయితీలలో టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్

అసిస్టెంట్ల ద్వారా డబ్బు తీసుకుని స్వాహా చేసినట్టు తెలుస్తోంది. శుక్రవారం జరిగిన ప్రజావేదిక ప్రజల మధ్యన కాకుండా కేవలం అధికారులతోనే జరగడం చర్చినీయాంశం అయింది. ప్రజావేదికలో అవినీతిపై ప్రస్తావించాల్సిన తనిఖి బృందం పెళ్లి చూపుల పేరంటంలో చూపులు చూసుకున్నట్టు నవ్వుకుంటు ముగించారు. 10 గంటలకు ప్రారంభమైన సభ 12 గంటలకే ముగిసింది అంటే 12 పంచాయితీల ప్రజాధనంపై సంబంధిత అధికారులు ఎంత నిర్లక్ష్యం వహించారో తెలుస్తుంది. వలసలు నివారించాలని ప్రభుత్వాలు ఆదేశించినప్పటికీ ప్రజాధనం ఇలా అధికార దుర్వినియోగం అవుతుంటే జిల్లా స్థాయి అధికారులు కూడా ఈ అవినీతిని ప్రోత్సాహించినట్టు తెలుస్తుంది. తనిఖీ బృందం వచ్చినప్పటి నుండి ఆయా పంచాయితీల టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లకు వేలాది రూపాయలు ఖర్చు రావడమే కాకుండా అవినీతి తేలిన పంచాయితీలలో వేలాది రూపాయలు ముడుపులు ఇచ్చారనే విమర్శలు ఆ కార్యాలయంలోనే వినపడుతున్నాయి. ప్రజావేదిక ముగిసిన అనంతరం లేపాక్షి ఉపాధి అధికారులతో సమావేశమైన పై స్థాయి అధికారిపై విచ్చలవిడిగా ఖర్చు పెట్టించారనే కిందస్థాయి ఆగ్రహం వ్యక్తం చేసారు. అంతేకాకుండా ఒకరిద్దరిని ఇరికించి మిగిలిన వారిని తప్పించారని ఆవేదన చెందారు. ఈ తనిఖిపై ప్రత్యేక దృష్టి పెట్టి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

గోదాము కోసం స్థల పరిశీలన

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 1-1 గల 5 ఎకరాల భూమిని పౌర సరఫరాల గోదాముకు కొరకు స్థానిక తహశీల్దార్ సువర్ణ తో కలిసి శనివారం పరిశీలించిన సబ్ కలెక్టర్ కార్తీక్ మండల సర్వే కోదండపాణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పురుషోత్తం తదితరులు పాల్గొని స్థలాన్ని పరిశీలించారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - సోమందేపల్లి : మండల కేంద్రంలోని వాల్మీకి సర్కిల్ సమీపంలో నివాస ముంటున్న తెలుగుదేశం పార్టీకి చెందిన నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు వడ్డే గోపి(39) శనివారం ఉదయం 10 గంటల సమయంలో తాను నివసిస్తున్న ఇంటిలోనే ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల సాయంతో పెనుగొండ ప్రభుత్వాసుపత్రికి తరలింపగా అతను చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. ఇతనికి భార్య ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. స్థానిక వాల్మీకి సర్కిల్లో ఒక కాంప్లెక్స్ యందు బట్టల దుకాణం వేసుకుని జీవనం కొనసాగిస్తుండేవారు. ఇంటి పెద్దదిక్కు మరణించడంతో వారి కుటుంబ సభ్యులు దిక్కులేని వారమైపోయామని కన్నీటి పర్యంతమయ్యారు. నియోజకవర్గానికి చెందిన పలువురు తెలుగుదేశం నాయ కులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో శవానికి పోస్టుమార్టం నిర్వహించి వారి కుటుంబ సభ్యులకి అప్పగిం చారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆస్పత్రిలో పాలు బ్రెడ్ పంపిణీ

విశాలాంధ్ర - గోరంట్ల : గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలోని రెండవ వార్డు సభ్యురాలు జొన్నా ఆదిలక్ష్మమ్మ కుమారుడు పట్టణ రెండవ ఎంపీటీసీ సభ్యురాలు జొన్నా చంద్రకళ తండ్రి వైయస్ఆర్‌సీపీ నాయుకులు జొన్నా ఆంజనేయులు పుట్టిన రోజున పురస్కరించుకుని స్థానిక గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి కమిటీ చైర్మన్ చింతా రామచంద్రారెడ్డి తో కలిసి జొన్న ఆంజనేయులు ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పాలు బ్రెడ్లు పంపిణీ చేసి, జొన్న ఆంజనేయులు జజన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.తదనంతరం ఆసుపత్రి కమిటీ హాల్లో ఏర్పాటు చేసిన సమవేశ మందిరంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ ప్రభుత్వ వైద్యులు శివకుమార్ కమిటీ చైర్మన్ చింతా రామచంద్రారెడ్డి రాష్ట్ర ఆర్యవైశ్య రాజకీయ విభాగం సుకుమార్ గుప్తా రోషన్ బాషా మరియు వైయస్ ఆర్ సీపీ నాయుకులు కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్టింగ్ చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం ఆసుపత్రి కమిటీ చైర్మన్ చింతా రామచంద్రరెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం విద్యకు వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి కార్పొరేట్ కళాశాలు వైద్య శాలలకు దీటుగా సేవలు అందిస్తున్న విషయం తెలిసిందేనని, దానికి తోడుగా "మన ఊరు మన ఆసుపత్రి" అనే కార్యక్రమం ద్వారా ఆసుపత్రిలోని అవసరాలను గుర్తించి ఎవరి కి తోచిన సహాయం వారు చేస్తే పుణ్య కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత సేవలు సకాలంలో అందుతాయని తెలపడంతో స్పందించిన జొన్నా ఆంజనే యులు తన పుట్టినరోజు సందర్భంగా ఆసుపత్రికి మూడు మంచాలు విరాళం గా ప్రకటించడం చాలా సంతోషదాయకమని,మన ఊరు మన ఆసుపత్రి అనే కార్యక్రమం ద్వారా దాతల విరాళాలుతో ఆసుపత్రిన మరింత అభివృద్ధి చేపట్టా లని ఆసుపత్రి కమిటీ చైర్మన్ చింతా రామచంద్రారెడ్డి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రోషన్ బాషా,మాజి డిలర్ లక్ష్మి నారాయణ, గంగాధర్,ఆచారి పెట్టా బ్రదర్స్, నిజయ్ కుమార్, శశివర్ధన్, నరశింహా రెడ్డి, రామంజి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్లు ఈ కేవైసీ చేయించండి.

విశాలాంధ్ర - ధర్మవరం : పట్టణంలోని రిటైర్డ్ ప్రభుత్వ పెన్షనర్లు ఈనెల 31వ తేదీ లోపు ఈ కేవైసీని చేయించుకోవాలని ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు చలపతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ పట్టణంలోని ట్రెజరీ కార్యాలయంలో ఆధార్ కార్డు, సి ఎఫ్ ఎం ఎస్ నెంబర్ తీసుకొని వెళ్లి, ఈ కేవైసీ చేసుకోవాలని తెలిపారు. లేనియెడల పెన్షన్లు సకాలంలో పడవని రాష్ట్ర పెన్షనర్ల సంఘం వారు తెలిపి ఉన్నారని వారు తెలిపారు. కావున ఈ అవకాశాన్ని పెన్షనర్లు సద్వినియోగం చేసుకొని, సకాలంలో ఈ కేవైసీ చేయించుకోవాలని మరోసారి తెలిపారు.

క్షేత్రస్థాయిలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్సీ లబ్ధిదారులను గుర్తించాలి

విశాలాంధ్ర - పుట్టపర్తి : క్షేత్రస్థాయిలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్సీ లబ్ధిదారులను గుర్తించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్ లో ఎస్సీ లబ్ధిదారుల ప్రకృతి వ్యవసాయంపై కన్వర్జెన్సీ మీటింగ్ ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జడ్పిఎన్ఎఫ్ (జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్)లో భాగంగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్సీ లబ్ధిదారులను గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్నారు. జిల్లాలో 1,055 మంది ఎస్సీ రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని రైతు సాధికారిక సంస్థ నుంచి ఎస్సీ కార్పొరేషన్ వీసీ ఎండికి లబ్ధిదారుల జాబితాను అందజేయడం జరిగిందని, ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయి లో ఎస్సీ రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారా లేదా అనేది పరిశీలన చేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్సీ లబ్ధిదారులకు సంబంధించి ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున ప్రభుత్వం 1 కోటి 5 లక్షల 50 వేల రూపాయల సహాయాన్ని మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని నిజమైన ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్సీ లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం

క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు, డీపీఎం, ఆగ్రోస్, సీడ్ కార్పొరేషన్, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు పర్యటించి నిజమైన లబ్ధిదారులను త్వరితగతిన గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి ప్రభాకర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు, జిల్లా ప్రాజెక్టు మేనేజర్, జీఎం ఆగ్రోస్, జీఎం సీడ్ కార్పొరేషన్ పాల్గొన్నారు.

తోట ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం

విశాలాంధ్ర - గోరంట్ల : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెనుగొండ నియోజకవర్గ ఇంచార్జ్ జీఎం శేఖర్ నాయకత్వంలో మండల బిజెపి కార్యవర్గ సమావేశం స్థానిక బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షుడు తోట ఈశ్వర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ 9 సంవత్సరాలు విజయవంతంగా పరిపాలించిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించిన విషయాన్ని ఈనెల 31 నుండి జూన్ 31 దాకా నిర్వహించే కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ రెడ్డి, మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ముంతాజ్, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు చిట్టీ ఖగేంద్ర, జిల్లా నేత సెల్ కో కన్వీనర్ వెంకటాచలం, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి,మండల ఉపాధ్యక్షులు బాలకృష్ణ, మండల యువమోర్చా అధ్యక్షులు నరేష్, మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శి కాచర్ల హరీష్ మండల యువమోర్చా ఉపాధ్యక్షులు,ఆంజనేయులు, మహిళా మోర్చా మండల అధ్యక్షులు రామాంజనమ్మ,మండల ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి అచ్చు వెంకటేష్, అరుణ్, కర్ణ వెంకటేష్ తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గాంధీ హరిజన హాస్టల్ విడపనకల్ మండల కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - విడపనకల్లు : ఉరవకొండ మండల కేంద్రంలో ఉన్న శ్రీ గాంధీ హరిజన హాస్టల్ విడపనకల్ మండల కమిటీని మండల ఇన్చార్జి కేంగురి ఎర్రిస్వామి ఆధ్వర్యంలో శనివారం ఎన్నిక చేశారు. మండల అధ్యక్షులుగా హావలిగి నాగేష్, ఉపాధ్యక్షులుగా కొట్టాలపల్లి నాగేష్, కరకముక్కల గురు ప్రసాద్, ఓబులేసు, అల్లేప్ప, ఉమాశంకర్, రామాంజనేయులు, గంగరాజులను, ప్రధాన కార్యదర్శులుగా పోలికి సుధాకర్, నారాయణస్వామి, గంగన్న తిప్పయ్యలను, సహాయ కార్యదర్శులుగా అంజి, బలరాం, భూపతి, నెట్టికల్లు, రాము, రామంజిలను, ట్రెజరర్ లుగా విడపనకల్ నాగేంద్ర, కొట్టాలపల్లి సోమశేఖర్ లను, మిగిలిన సభ్యులను కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు శ్రీ గాంధీ హరిజన హాస్టల్ కమిటీ సభ్యులు కేంగూరి ఎర్రిస్వామి,ఆనంద్ రాజ్,వీరప్ప పేర్కొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పుట్టపర్తి : పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం వైయస్సార్ పార్టీ కార్యా లయంలో నాయకులు కార్యకర్తలు మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉండగా నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు శాలువాలు బొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, పుడా చైర్ పర్సన్ లక్ష్మీ నరసమ్మ, కన్వీనర్లు రంగారెడ్డి, నరసారెడ్డి, జగన్మోహన్ రెడ్డి,ఎంపీపీ ఏవి రమణారెడ్డి, జిల్లా అగ్రి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, సెర్ఫ్ డైరెక్టర్ మాధవరెడ్డి, వైస్ చైర్మన్ తిప్పన్న, లక్ష్మీనారాయణ రెడ్డి, కౌన్సిలర్ సాయి గీత, సూర్య గౌడ్, చెరువు భాస్కర్ రెడ్డి, లక్ష్మీదేవి, పవన్ కుమార్, నాయకులు గంగాద్రి, గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచుకున్నారు.

ప్రజా సేవకులు వాలంటరీలే

విశాలాంధ్ర - లేపాక్షి : గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం నుండి అందే ప్రతి పథకాన్ని పేదల వద్దకు చేరుస్తున్న వాలంటర్లే ప్రజాసేవకులని గ్రామ సర్పంచ్ అశ్వత్తనారాయణ పేర్కొన్నారు. శనివారం వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా పులమతి లో వలంటీర్లను సన్మానించారు. ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చడంలో వారు ప్రత్యేక శ్రద్ధ కనబరిచారన్నారని సర్పంచ్ కొనియాడారు. ప్రభుత్వం నుంచి పథకాలు మరింత వేగవంతంగా అందజేసి ప్రభుత్వంకు మంచి పేరు తీసుకు రావాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం వారిని శాలువలతో సత్కరించారు. ఈ కార్యాక్రమంలో పంచాయితీ కార్యదర్శి దుర్గయ్య, వైఎస్సార్సీపీ నాయకులు ప్రభాకర్ రావు, కరియప్ప తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ ఇంచార్జ్ డాక్టర్ నజీర్

విశాలాంధ్ర - ధర్మవరం : వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరికి కంటి వెలుగును ప్రభుత్వ ఆదేశాల మేరకు అందించడమే మా లక్ష్యమని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ ఇంచార్జ్ డాక్టర్ నజీర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం పలు విషయాలను వారు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి వైద్య విభాగం 2018 ఫిబ్రవరిలో ప్రారంభమైందని, అప్పటినుండి ఏప్రిల్-2023 వరకు 26,238 మందికి కంటి వైద్య చికిత్సలను అందించడంతోపాటు 21,799 మందికి ఉచితంగా కంటి అద్దాలను కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి రోజు ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి సమస్యలు ఉన్నవారికి ఉదయం 9 గంటల నుండి ఒంటి గంట వరకు కంటి వైద్య చికిత్సలను నిర్వహించబడును అని, ఆ కంటి అద్దాలు అవసరమైన వారికి 15 రోజుల తర్వాత ప్రతిరోజు మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల లోపల కంటి అద్దాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కంటి సమస్యలు ఉన్నవారు ఆధార్ కార్డు, ప్రస్తుతం పని చేస్తున్న సెల్ నెంబరు, పూర్తి చిరునామా ఇవ్వాలని వారు తెలిపారు. వయస్సుతో నిమిత్తం లేకుండా వృద్ధుల వరకు కూడా కంటి సమస్యలపై వైద్య చికిత్సలను నాణ్యంగా అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఏ..కోమల, పీఎంఓయే. వాసంతి పాల్గొన్నారు.

అనాధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర - ధర్మవరం : మండల పరిధిలోని గొట్లూరు గ్రామంలో గల అనాధాశ్రమంలో పట్టణ చేనేత ప్రముఖులు ఎర్రజోడు శ్రీనివాసులు వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం మూడు రోజులు పాటు ఆశ్రమంలోని అనాధ వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తారక్ ట్రస్ట్ నిర్వాహకులు అంజి తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రఫుల్ల చంద్ర దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలియజేశారు.. దాతలు తరఫున అన్నదానం చేయడానికి అంజి, రమేష్, ముత్యాలు, తుకారాం, తారక్ చేయూత తరపున ఈ సేవలను అందించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రజోడు లక్ష్మీదేవి,వారి కుమారులు ఎర్రజోడు లోకేష్, ఎర్రజోడు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆసుపత్రి తనిఖీ

విశాలాంధ్ర - బత్తలపల్లి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డా. ఎస్.వి కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఎస్ సిడి, సీడీ సర్వే ప్రగతి , రక్తహీనత తో ఉన్న గర్భవతులకు అందిస్తున్న సేవలు, వీహెచ్సీ లో జరిగే ప్రసవాల సంఖ్యను పెంచాలని, ఎఫ్.ఆర్.సి హాజరు గూర్చి, వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు పురోగతి పై సమీక్ష చేపట్టారు. వైద్యాధికారి డా .తేజశ్రీ, సిబ్బంది సమీక్షలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా వైద్యాధికారి జిల్లా కలెక్టరు అదేశాలు అనుసరించి మండలంలోని వత్యాపురం తండా అంగన్ వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్ లో చూపిన విధంగా ఆహార ధాన్యాలు, నూనె, పాలు తదితరాలు పరిశీలించారు. అంగన్ వాడీ కేంద్రం ద్వారా గ్రామంలో గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న సేవల్ని గూర్చి విచారించడమైనది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకుడు చంద్రశేఖరరెడ్డి, శ్రీదేవి, మంజుల, జయలక్ష్మి , ఆశా, నిర్మల కార్యక్రమంలో పాల్గొనడమైనది. ఆ తర్వాత డి.చెర్లోపల్లి వైస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను పరిశీలించారు.